# శుభలేఖ



వీధికి ఇరువైపులా ఉన్నాయి రెండు పార్కులు. ఒకటి నవనవలాడే చెట్లతో శుభ్రంగా నిండుగా ఉంది. రెండవది నిర్జీవంగా రాళ్ళతోనూ ఇసుకతోనూ నిండిఉంది. పార్కులకు చుట్టూ మూడంతస్తుల భవనాలు ఒకదానికి ఇంకొకటి పోటీగా నిల్చున్నాయి. చలిని లోనికి రానివ్వకుండా అన్ని ఇళ్ళలో తలుపులు వేసివున్నాయి.

మంచు తెరలోనుండి గుడ్డిగా వెలుగుతూంది ఉన్న ఒక్క వీధిలైటు. పార్కులోని చెట్లు, గడ్డి మంచుకు తడిసి ఆ పలచటి కాంతిలో కూడా మిలమిల మెరుస్తున్నాయి.

డాబా గది కిటికీలోనుండి ఆ నిర్జీవ వాతావరణాన్ని తిలకిస్తున్న ప్రసాద్ వెనక్కుతిరిగి,

"ఏమోయ్, ఇంకా ఎంత సేపు?" అన్నాడు.

"ఉండవోయ్! తొందరపడితే ఎలా?" అన్నాడు మూర్తి, తన పనిని సాగిస్తూ.

అయిదు నిమిషాలు గడిచేయి. ప్రసాద్, మూర్తి ఎదురెదురుగా కూర్చున్నారు.

"టు యువర్ హెల్త్" అన్నారు ఇద్దరూ

**ఏది ముందో, ఏది వెనకో చెప్పడం ఎంత సులభమో, అశాశ్వతమైన ఈ ప్రపంచంలో దేనికి ఏది కారణమో చెప్పడంకూడా అంతే సులభం. వాస్తవం ఎలా ఉన్నా ప్రధానంగా ఊహాయుక్తాలపైనే ఈలాంటి విషయాలలో నిర్ణయాలు జరగడంకద్దు. కనకనే పలువురి జీవితాలు విషాదగాథలుగా పరిణమించడం.**

ఒకేసారి. రెండు గ్లాసులూ ఢీకొనగా క్షణకాలం సంగీతం ఉద్భవించింది. ఇద్దరిలోనూ తీవ్ర ధాయలు మాయమయ్యేయి. ఒకరి నొకరు స్నేహపూర్వకంగా చూసి నవ్వుకున్నారు. సిగరెట్లు వెలిగేయి. గాలిలో లీనం కావడానికి ఆస్కారం లేక పొగ మత్తుగా అలా గదిలోనే ఉండి పోయింది.

"ఇంత ఓపిక లేనివాడివి ఎందుకు పనికి వస్తావోయ్!" అన్నాడు మూర్తి నవ్వుతూ.

"పొరబాటు. నాకు ఉన్న ఓపిక ఇంకెవ్వరికీ లేదని మా బామ్మ అంటూవుండేది."

"బామ్మ కాలంపోయి, బాంబుకాలం వచ్చిం దోయ్. ఇప్పటి సంగ తేమిటి? ఇంతకీ మీ అత్త గారి అభిప్రాయ మేమిటి?"

"మా అత్తగారూ!" అంటూ నివ్వెరపోయి చూసేడు ప్రసాద్.

"అదే లేవోయ్, మీ కాబోయే...."

"ఎవరైనా కాబోయే భార్యామణి గురించి అడుగుతారు. అటువంటిది నువ్వేమో..."

"బ్రదర్, నీకు ఓపికే కాక జ్ఞాపకశక్తి కూడ తక్కువ. ఒప్పుకోక తప్పదు. నువ్వు వ్రాసిన ఉత్తరాలు తీయమంటావా?"

"అక్కరలేదు గాని,ఏమిటి వ్రాసేనంటావ్?"

"పెళ్ళి చూపులయ్యేయని, పిల్ల నచ్చి నట్టు చెప్పేవని, అయినా ఆఖరి మాట మీ పెద్దలు చెప్తారని చెప్పేవని, ఆ తరువాత బరంపురంనుండి హైదరాబాదుకి మీ అన్నయ్య పెళ్ళికని నువ్వూ, మీ అక్కయ్యా ప్రయాణం కడుతూవుంటే, మీ అత్తగారు—కాబోయే అత్తగారు—మీతో పెళ్ళికి బయలుదేరిందని..."

"మరేం అంతా తెలుసు దొరగారికి" అన్నాడు ప్రసాద్ చిరునవ్వు నవ్వుతూ.

"ఆతరువాత ఏం జరిగిందో చెప్పు."

"తరువాత ఏం జరిగితే ఏంలే. ముందు కథే బాగుంటుంది."

"పోనీ, శ్రీమతితో మాట్లాడేవా?"

"ఆఁ!"

"కాస్త వివరాలుచెప్పవోయి ఈనిర్భాగ్యుడికి."

గ్లాసులు ఖాళీ అయ్యేయి.; మళ్ళీ నిండేయి. పొగను బయటికి తొలగించడానికి మూర్తి కిటికీ తలుపులు తెరిచేడు. ఒక్కసారిగా తీవ్రమైన చలిగాలి గదిని ఆవరించింది. కాని ఉద్రిక్తులై వున్న ఆ యువక శరీరాల్ని బాధించలేక చప్పబడి పోయింది.

మూర్తి తిరిగివచ్చి కుర్చీలో కూర్చోగానే, ప్రసాద్ మొదలుపెట్టేడు:

"వాళ్ళు మాదగ్గర బంధువులేనోయ్. నేను ఈ ఢిల్లీలో ఉంటూ పదేళ్ళపైన అయిందని తెలుసుగా? అదివరకు కూడ మేము మా ఊళ్ళో ఉండడం తక్కువ. వాళ్ళూ అంతే. ఒకసారి అందరం మా ఊళ్ళో కలవడం తటస్థ పడినప్పుడు ఆ అమ్మాయిని చూసేను. చాల చిన్నప్పటి మాట. చూడనట్టే లెక్క."

"అవును, మనుష్యులు మారడం ఎంత సేపు!"

"నీ సైకాలజీని అటు వుంచవోయి కాస్సేపు. నే నంటున్నది మారడం గురించి కాదు, పెరగడం."

"ఆ అమ్మాయి బాగా పెరిగిపోయిం దంటావ్?"

"నిజం. ఇప్పుడు బాగాపెద్దిగాకనిపిస్తుంది."

"మరి అందచందాలో?"

"లోటులేదు. బ్రదర్, ఒక్కమాట చెప్తాను. మనవాళ్ళలో ఉన్న సహజ సౌందర్యం ఇక్కడి వాళ్ళలో లేదోయ్."

"అలా కొట్టిపారేయడానికి వీలులేదు." మూర్తి ప్రతిఘటించేడు. "ఎక్కడి అందం అక్కడిది. ఊఁ. తరువాత?"

"నేను మా అక్కయ్యా వాళ్ళింట్లో దిగేనా? సరిగ్గా ఆ రోజు సాయంకాలం ఆ అమ్మాయి—పేరు కమల—వాళ్ళ అక్కయ్య సరళ కలిసి మా యింటికి వచ్చేరు, ఏదో సినీమా ప్రోగ్రాంవేసు కొని. నేను అలవాటు ప్రకారం ఉత్తరం ముక్క వ్రాయకుండా అకస్మాత్తుగా ఆ రోజు దిగేనేమో—మా అక్కయ్య అదివరకే వాళ్ళతో ఈ ప్రోగ్రాం పెట్టుకొంది—అక్కయ్య సందిగ్ధావస్థలో పడగా, ప్రోగ్రాం మానవద్దని నేనే ప్రోద్బలం చేసేను.

"కమలను మొదటిసారిగా చూడడం ఆమె అక్కయ్యకోసం ఎదురుచూస్తూ వీధిలో నిలుచుని వుండగా. వీధి గుమ్మం దాకా వెళ్ళి చూడ ముచ్చటగావున్న ఆ యిద్దరు అక్కచెల్లెళ్ళని ఒకసారి పరీక్షించి చూసి తిరిగివచ్చేను. వెడల్పు ముఖం, తేజోవంతమైన కళ్ళు, ముఖారవిందానికి తగినట్టు గుండ్రటి బొట్టు పెట్టుకొని సలక్షణంగా ఉంది సరళ. ఆమెకన్న సన్నగా, నాజూకుగా కనిపిస్తోంది కమల. శరీర చ్ఛాయలో కూడ కమలే మెరుగు. ఇద్దరూ ఒకే రకం చీర కట్టుకొని వున్నారు. అదే రంగుచీర కట్టుకొని, లోపలినుండి బయటికివచ్చిన మా అక్కయ్య కిటికీ దగ్గర కాపలా కాస్తున్న నాతో 'వస్తాను' అని చెప్పి వెళ్ళిపోయింది" అని మౌనంగా ఏదో ఆలోచించసాగేడు ప్రసాద్.

"ఏమిటోయ్, కమల కళ్ళకి కడుతోందా?" అని మూర్తి అన్న మాటలు అతనిని తిరిగి ఈ ప్రపంచానికి తీసుకువచ్చేయి. ప్రసాద్ కంట అస్పష్టంగా నిలిచిన నీటిబొట్లను మూర్తి గుర్తించలేదు. "ఊఁ కథ కానియ్యి" అన్నాడు.

"కథ కాదోయ్, కల" అన్నాడు ప్రసాద్. "వాళ్ళు అలా వెళ్తున్నప్పుడు చూస్తూవుంటే ఎంతో ముచ్చటగా ఉండెనోయ్. ఈ దూర దేశాలలో మనకి ఎందుకువచ్చిన ఉద్యోగం, హాయిగా మన ప్రాంతాలలో, మనవాళ్ళతోనే వుంటే ఎంత బాగుంటుందో అనిపించేది. నేను ఇప్పుడు ఆలోచిస్తున్నది కమల గురించి కాదు, మా అక్కయ్య గురించి. నేను సెలవులో ఉన్న రెండు నెలల్లూ ఆమె చూపిన ఆప్యాయత, ఆదరణ జ్ఞాపకం వచ్చేయి. మా అన్నయ్య పెళ్ళికని, మా పెద్దన్నయ్యా పెద్దక్కయ్యా వాళ్ళూ అంతా వచ్చేరు. పెళ్ళి సందడి కాగానే ఎవరి దారిని వాళ్ళు వెళ్ళిపోయేరు. ఈ అక్కయ్య మాత్రం నన్ను తిరిగి నా వూరు రమ్మని బలవంతం చేయడంతో కాదనలేక తిరిగి వచ్చేను" అని తిరిగి మౌనం వహించేడు ప్రసాద్.

మూర్తి సిగరెట్టుతీసి అందించేడు.

"రెండేళ్ళక్రితం మా అమ్మ ఆకస్మాత్తుగా పోవడం నాకు పెద్ద షాకు అయిపోయింది ఆ రోజుల్లో. దానితో మా చిన్నక్కయ్యలో చాల మార్పు వచ్చిందని అనిపిస్తుంది నాకు. తోబుట్టువు లనేసరికి విపరీతమైన అభిమానం కనబరుస్తుంది. వెర్రి అభిమానం అనవచ్చు. కలిగిన కష్టం అందరికీ ఒకటే అయినా, దాని పర్యవసానం ఈమెలో ఎక్కువ కనబడుతుంది. చిత్ర మేమిటంటే, మా అమ్మ కూడ ఎక్కువగా ఈమె గురించి తలుస్తూ 'వాళ్ళూ పిల్లలూ ఎలాగున్నారో' అని అంటూ వుండేది."

మూర్తి శ్రద్ధగా వింటున్నాడు.

"ఏం, ఇంకొక రౌండు వేద్దామా?" అన్నాడు ప్రసాద్. మూర్తి మాట్లాడకుండా గ్లాసులను నింపేడు.

"కమలని ఆ సాయంకాలపు ముహూర్తంలో మొదటిసారిగా చూసే నన్నమాట."


"శుభ ముహూర్తం అను" అన్నాడు మూర్తి అకారణంగా బిగ్గరగా నవ్వుతూ.


"అసలు శుభ ముహూర్తం నిర్ణయిస్తూ ఆ మర్నాడు సాయంకాలం మా అత్తయ్య వచ్చింది, సరళతోసహా. ఆ వచ్చే మంగళవారం సాయంకాలం ఏడు గంటలలోగా ఎంతవేగం వీలయితే అంత వేగం రమ్మని మా అక్కయ్యతోనూ, నాతోనూ చెప్పి వెళ్ళిపోయింది. అనుకున్న విధంగా, అతి శాస్త్రోక్తంగా మా పెద్ద తల్లి సమక్షాన పెళ్ళి చూపులు జరిగిపోయేయి."

"శ్రీమతివారు తమతో మాట్లాడేరా?"

"డైరక్టుగా లేదనుకో. కాలేజీల ప్రసంగం, సినిమాల ప్రసంగం రాగానే ఏదో మాట్లాడింది. బ్రదర్, నాకు నేను థాంక్సు చెప్పుకోవాలి—

**న్యాయపతి గోపాలకృష్ణ**




# శుభలేఖ

మన వైఖరివల్ల సుమారు రెండు గంటలసేపు ఎలా కూర్చున్నవాళ్ళు అలా వుండిపోయేరు. మామయ్య కాస్సేపు కూర్చొని పనిమీద బయటికి వెళ్ళిపోయే డనుకో. మధ్యలో ఫలహారా లందించింది సరళ. వక్కపొడి అందించింది కమల. 'సిగరెట్లు కావాలా?' అని వేళాకోళంగా అడిగేడు వాళ్ళ తమ్ముడు గోపి.

"కమల బాగా పాడుతుందని, నాట్యం చేస్తుందని ప్రకటించింది మా పెద్ద తల్లి. నేను పత్రికలకి కథలు వ్రాస్తూవుంటానని నన్ను కూడ తెగపొగిడింది. అప్పుడే వచ్చిన పత్రికలో 'పెళ్ళి చూపులు' అనే కథ పడిందని చలోక్తి విసిరి, కమలకి అందించింది పుస్తకాన్ని. అంతా నవ్వేరు. ఇలా వింతగా జరిగిపోయేయి పెళ్ళి చూపులు.

"ఆ మర్నాడు అత్తయ్య కోవిలకి వెళ్తూ దారిలో మా యింటికి వచ్చి, ఆ వచ్చే ఆదివారం భోజనానికి రమ్మని చెప్పేసి వెళ్ళిపోయింది."

"తెలియక అంటున్నాను—ఇటువంటి సందర్భాలలో భోజనాలూ అవీ పెట్టుకోకూడదంటారు?" అన్నాడు మూర్తి నెమ్మదిగా.

"ఆ మాటే నేనూ అన్నాను, కలికితే అలకదంటారని వాళ్ళకు తెలుసని తెలిసి కూడా. 'అబ్బే, ఫరవాలేదు. మా మేనల్లుడుగా ఊరినుండి వచ్చేవు కాబట్టి ఈ విందు' అంది మా అత్తయ్య. నేను 'సరే' అన్నాను.

"ఆ ఆదివారం ప్రొద్దుటిపూట. మామయ్య పనిమీద దగ్గర రికి కాంపు వెళ్ళాడు. మధ్యాహ్నంసరికి తిరిగి వచ్చేస్తాడని చెప్పింది అత్తయ్య. భోజనాలయ్యేయి. మా అక్కయ్య, అత్తయ్య కుర్చీలమీద కూర్చునే కునుకు తీస్తున్నారు. పిల్లలంతా ఎండని లెక్క చేయక వీధి వరండాలో ఆడుతున్నారు. సరళ, కమల రేడియో దగ్గర కూర్చొని ఉన్నారు. కమల పుస్తకం చదువుతోంది.

"మామయ్య వచ్చేడు. 'భోజనాలయ్యేయా?' అన్నాడు పలకరిస్తూ. తనకూ విస్తరి వేయమని చెప్పేడు సరళతో. 'మొన్న మీరు వెళ్ళిపోయిన తరువాత కమల ఏం చేసిందో తెలుసా? గబగబా ఆ పత్రికలోని "పెళ్ళి చూపులు" కథ చదివేసింది' అన్నాడు నవ్వుతూ. కమల సిగ్గుతో తల వంచుకుంది. 'అంత సిగ్గెందుకే' అంటూ భోజనానికి వెళ్ళిపోయేడు మామయ్య.

'కమల సింపుల్ డ్రెస్‌లో ఉంది. విరబోసిన జుట్టు ఆమెకు అధిక సౌందర్యాన్ని చేకూరుస్తోంది. ఆమెతో మాట్లాడాలని అనిపించితే, లేచి మెల్లగా రెండడుగులు వేసేను. పుస్తకాన్ని గట్టిగా అదిమి పట్టుకొంది కమల.

'నిజంగా చదువుతున్నట్టా, నటిస్తున్నట్టా?' అన్నాను.

'ఎలాగ అనుకుంటే అలాగే' అంది కమల, ఆ తరువాత ఏమి మాట్లాడాలో తెలియలేదు

నాకు. క్షణం ఆలోచించి, 'సినిమాకి వెళ్దామా' అన్నాను. 'బాగుండదు' అని ముక్తసరిగా అని తల వంచేసుకొంది కమల. ఆమె అన్నమాటలో నిజం గోచరించింది నాకు. అటువంటి ఊళ్ళలో కలిసి సినిమాకి వెళ్ళేమంటే చూసినవాళ్ళు, విన్నవాళ్ళు ఊరుకోరు.

'పోనీ, ఎప్పుడైనా మా యింటికి వస్తావా?' అన్నాను.

'సరే' అన్నట్టుగా తల ఊపింది కమల. ఆ రోజు అంతకంటే మాట్లాడలేకపోయేను. నేనంటే ఇష్టపడినట్టు, పెళ్ళి చూపులు కథ ధర్మమా అని తెలిసిపోయిందనుకో. అయినా, బ్రదర్, ఆమెతో ఏకాంతంగా మాట్లాడాలని అనిపించేది."

"అది అతి సహజం" అన్నాడు మూర్తి, పెద్ద అనుభవజ్ఞుడులా. "పోనీ, ఆ తర్వాత మీ యింటికి వచ్చిందా?"

"వచ్చింది, కాని సరళతో కూడ వచ్చేది. సరళ పట్టించుకునే మనిషి కాదనుకో. అయినా అవకాశాన్ని కలిగించుకోలేదు నేనే."

"అంతా ఓకే అయింది కదా, మీ అన్నయ్య పెళ్ళితోపాటు నీది కూడా కానివ్వలేకపోయేవా?"

"అలా అనే పట్టుబట్టేరు మావాళ్ళు. 'సరళకు కూడ సంబంధం నిశ్చయంకాగానే ఇద్దరికీ కలిపి చేసేస్తాం. ఏమైనా వచ్చే ఏడాది లోగానే' అన్నారు మామయ్యావాళ్ళూ. ఇదంతా ఉత్తర ప్రత్యుత్తరాలలోనే అనుకో.

"ఆ తరవాత పది రోజుల్లో మా అన్నయ్య పెళ్ళికి బయలుదేరుతూవుంటే, అత్తయ్యకూడ బయలుదేరింది, వాళ్ళ కుటుంబానికి ప్రతినిధిగా, ఆపైన మా సంబంధం స్థిరపరుచుకోవడానికి."

"అయితే వచ్చే ఏడాదికి శ్రీవారు కమలా సమేతంగా ఉంటారన్నమాట? కంగ్రాచులేషన్స్" అంటూ చెయ్యి జాపేడు మూర్తి.

చేతిని అందివ్వకుండా, "స్టాకుఉందా ఇంకా?" అని ప్రశ్నించేడు ప్రసాద్.

"స్టాకు లేకేం? కాని మోతాదు మించేవు, జాగ్రత్త" అన్నాడు మూర్తి.

"మనకి అటువంటి భయమేమీ లేదోయ్" అంటూ వికారంగా నవ్వేడు ప్రసాద్.

రెండు నిమిషాలు గడిచేయి. ప్రసాద్ కళ్ళు మిటకరిస్తూ అన్నాడు : "ఒకొక్కప్పుడు అనిపిస్తుంది—ఈ అలవాటు ఎందుకు చేసుకున్నామా అని, నిషా పేరిట నిమిష నిమిషానికీ విషాన్ని మింగుతున్నాం."

మూర్తి నిర్ఘాంతపోయేడు, ప్రసాద్ మాటల ధోరణి అర్థంకాక.


"అలవాటు ఎప్పుడూ మంచిది కాదు· ఎప్పుడో ఒకసారి సరదాకి అయితే ఫరవాలేదు. అదేనా మోతాదుని మించకూడదు" అన్నాడు.

"మొదట్లో అన్నీ సరదాకే చేస్తాం. తరువాత ఆ వ్యసనం పిశాచమయి మనం వదలాలన్నా వదలదు."

"మనిషినిబట్టి, అవకాశాన్నిబట్టి ఉంటుంది" అన్నాడు మూర్తి. "నువ్వు పెళ్ళి చేసుకున్న తరు




కండ్ల అందానికి రక్షణకు
దర్ బార్ కాజల్
కాటుక (రిజిష్టర్డు)
తయారుచేయువారు:
రాంబీర్ కంపెని. బొంబాయి—4.



కోతలు
గాయములు
ఎక్జిమా
తీట
పాదముల ఒరిపిడి
బొబ్బలు
వ్రణములు
మొటిమలు
కాళ్లు పగ్గె రాలటం
జర్మెక్స్
క్లోరోఫిల్ కలిపినది

# కాల్గేట్‌తో చెడ్డ శ్వాసను నిరోధించండి రోజంతా దంతక్షయం జరుగకుండా కాపాడుకోనండి!




ఎందుచేతనంటే: ఒక్కసారి తోముకుంటేనే కాల్గేట్ డెంటల్ క్రీమ్ నోటిలో దుర్వాసనను మరియు దంతక్షయమునకు కారణమైన సూక్ష్మక్రిములను 85% వరకు తొలగించును.

కాల్గేట్ 10 మందిలో 7 గురికి చెడ్డ శ్వాసను వెంటనే నిరోధించిందని మరియు భోజనం అయిన వెంటనే కాల్గేట్ పద్ధతిలో పళ్ళు తోముకొనుట వల్ల ఎక్కువ మందికి దంతక్షయమును బాగా అరికట్టిందని, పూర్వము దంతశాస్త్ర చరిత్రలో ఎన్నడూ తెలియ జేయనంతగా శాస్త్ర పరిశోధనల వల్ల నిరూపించబడినది! ఒక్క కాల్గేట్ మాత్రమే దీనికి ఋజువును కలిగివున్నది.

పిల్లలు కాల్గేట్‌తో సక్రమంగా పళ్ళు తోముకునే అలవాటును తేలికగా అవలంబిస్తారు. ఎందు చేతనంటే ఎక్కువ పేపు వింతే దాని పిప్పరమెంట్ లాటి సువాసనంటే వారికి చాలా ఇష్టం.

మీకు పౌడర్ కావాలంటే, ఈ లాభములన్నింటినీ కాల్గేట్ టూత్ పౌడర్ ద్వారా పొందగలరు.. ఒక డబ్బా వెంల తరబడి వస్తుంది...




శుభ్రతకొరకు, తాజా శ్వాసకొరకు మరియు పండ్లు తెల్లగా వుండుట కొరకు కాల్గేట్‌తో పండ్లను సక్రమంగా తోముకొనండి.

...ప్రపంచములోని ఏ ఒక్క ఇతర డెంటల్ క్రీమ్‌లకన్నా కాల్గేట్‌నే ఎక్కువ మంది వాడుతున్నారు.

Bo.0.35 TEL.


## శుభలేఖ

వాళ దీన్ని గురించే ఆలోచించవు."

"ఆ సదుద్దేశంతోనే ఈ పెళ్ళి తంతును ఇంతవరకు నడిపించేను" అన్నాడు ప్రసాద్. "కానీ తక్కినవాళ్ళు అర్థం చేసుకోరు. నాకూ అనిపిస్తుంది—నేను ఒకరిని వంచిస్తున్నానా, లేక ఇది ఆత్మవంచనేనా అని."

"నువ్వంటున్నది నాకు బోధపడడం లేదు."

"అయితే చెప్తా విను. నువ్వు ఇంతసేపూ విన్నది మొదటి ఘట్టం. రెండవ ఘట్టం వినడానికి శ్రావ్యంగా ఉండదు" అని కొంచెంసేపు ఆగి, తిరిగి అన్నాడు ప్రసాద్: "హైదరాబాదులో ఉన్న రోజుల్లో మన బండారం బయటపడింది. ఈ వ్యసనం గురించి అత్తయ్యకి కూడ తెలిసిపోయింది."

"కొంప మునిగినట్లే మరి!"

"కాని ఆమె మాత్రం అతి ఓర్మి, ఔదార్యం చూపించి, విషయం ఎరగనట్లే మసిలింది, అక్కడ ఉన్నన్నాళ్ళూ. పెళ్ళి సంబంధం స్థిరపరిచే కార్యం అడుగున పడిపోయిందనుకో. తిరిగి మా ఊరు వెళ్ళినతరువాత నాకు తెలిసినంత వరకు ఒక్క మావయ్యతోనే చెప్పింది."

"కమలకి కూడ తెలిసిపోయిందంటావా?"

"తెలిసే ఉండాలి మరి. నేను మా ఊరు తిరిగి చేరుకునేసరికి, వీధిలో నడవడం కూడ కష్టమయిన పని అయింది. ఊళ్ళో చిన్నా, పెద్దా—అందరి నోట నా గురించే. ఇదంతా హైదరాబాదులో ఉన్న మా బంధువులు ఉత్తరాలమీదుగా నడిపిన ప్రచార ఫలితం.

'అయ్యో, పాపం!' అని పైకి అంటూ లోలోన నవ్వుకున్నవాళ్ళు నాకు తెలుసు. ముఖ్యంగా ఆడవాళ్ళ సంగతి తెలుసుగా? ఇదిగో తోక అంటే అదిగో పులి అన్న రకంగా ఏవేవో కథలన్నీ వచ్చేయి నా గురించి. అందులో ముఖ్యమైనవి—నా గురించి బెంగతోనే మా అమ్మ పోయిందనీ, రెండవది నాకు ఈ ఊరినిండా అప్పులనీ—ఇలా ఎన్నో.

"ఇవన్నీ నన్ను బాధ పెట్టేవి కావు. కాని నావల్ల మా కుటుంబానికి వచ్చిన బాధ, నామీద ఆశలు పెట్టుకున్నవారి బాధ నన్ను కలవరపరిచేయి. అప్పుడే ఈ వ్యసనం జోలికి పోకూడదని నిశ్చయించుకున్నాను."

మూర్తి ఆశ్చర్యంగా అడిగేడు: "అయితే ఇవ్వాళ ఈ పార్టీ ఏర్పాటు చేయమని ప్రోద్బలం చేసింది నువ్వేగా!"

ప్రసాద్ విషాదంగా నవ్వేడు. "అప్పుడు మా అమ్మ పోవడంతో ప్రారంభించేను ఈ వ్యసనం. ఇప్పుడు—ఇది చూడు" అంటూ కోటు జేబులో నుండి ఒక కవరు తీసిఇచ్చేడు.

మూర్తి కవరు విప్పి చదివేడు—

"హైదరాబాదులోని ఒక ఇంజనీరుతో కమలకు... ★